# పెద్దాస్పత్రిలో మందుల దుకాణాల.. అక్రమాలు..!

(మొదటి పేజీ తరువాయి ) : కర్నూలు సర్వజన వైద్యశాల ఇన్‌పేషెంట్‌లో 1050 పడకలు, సూపర్ స్పెషాలిటీ బెడ్ కెపాసిటీ అదనం. ఓపీలకు వచ్చే రోగుల సంఖ్య దాదాపుగా 1000 ఉంటుంది. అంటే ఆస్పత్రికి ప్రతిరోజు సరాసరి 2000 మంది రోగులకు పైగా వస్తుంటారని అంచనా. అందులో చాలామంది పేద రోగులే ఉంటారు. వారందరూ కూడా ఆసుపత్రి ప్రాంగణంలోని జనరిక్ మందుల షాపులో మందులు కొంటున్నారు. అక్కడే ఆసుపత్రి బ్రాండ్ ఇమేజ్‌ని తగ్గించే మతలబు జరుగుతుంది. రోగుల రోగాలు తగ్గకుండా ఉండే వ్యవహారం నడుస్తోంది. ఆస్పత్రిలో వైద్యం అందించే వైద్యులు సరైన వారే అయినప్పటికీ... వారు సూచించిన మందులు రోగులకు అందడం లేదు. దీంతో చాలామంది పేద రోగులు పెద్ద ఆస్పత్రిలో ఈమధ్య సరైన వైద్యం అందించడం లేదని వాపోతున్నారు. హాస్పిటల్‌లో వైద్యులు రాసే మందుల చీటీ తీసుకొని అక్కడి జనరిక్ మెడికల్ షాపుకు వెళ్తే అక్కడున్న వ్యక్తి అతని చేతికి అందిన మెడిసిన్ ఇస్తున్నాడు. డాక్టర్ చీటీలో రాసిన మందుల పేర్లు ఆ పేద రోగులకు అర్థం కాదు. అయితే మందులు ఇచ్చే వ్యక్తికి కూడా ఆ పేర్లు అర్థం కాని పరిస్థితి ఇక్కడ ఉంది. కారణం మందులు అమ్మే వ్యక్తికి కూడా అవగాహన లేదు. మందులు అమ్మడంలో ఖచ్చితంగా ఫార్మసీ చేసిన వ్యక్తులు ఉండాలి. కానీ అక్కడ ఫార్మసీ చేసిన వారు ఎప్పుడో ఒకసారి మాత్రమే కనిపిస్తారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు సమయాల్లో అక్కడి మెడికల్ షాపులు తెరిచే ఉంటాయి. కానీ క్వాలిఫైడ్ పర్సన్ ఆ షాపులలో కనిపించడం లేదు. రోగి ప్రిస్కిప్షన్ చీటీ తీసుకువస్తే అందులోని మందులు తమ షాపులో ఉన్నా, లేకపోయినా సదరు మందులను బట్టి జబ్బును అంచనా వేసి... తమ వద్ద ఉన్న మందులు ఇచ్చేస్తుంటారు. అంటే ఇక్కడ వైద్యుడు ఇచ్చిన ట్రీట్మెంట్ కాకుండా... మెడికల్ షాప్‌లో పనిచేసే వ్యక్తి ఇచ్చే ట్రీట్మెంట్ నడుస్తుంది. అసలు మెడికల్ షాపులను తనిఖీ చేయాల్సిన డ్రగ్ కంట్రోల్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు బాగా విన్పిస్తున్నాయి.

సదరు దుకాణాలు జనరిక్ మందులను మాత్రమే అమ్మాలి. ఇతర మందులను అమ్మకూడదు. కానీ కొన్ని దుకాణాలు వారికి నచ్చినట్లు వారికి నచ్చిన మందులు అమ్మేస్తూ నిబంధనలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై ఆసుపత్రి అధికారులు నోటీసులు ఇచ్చిన స్పందించడం లేదు. ఇక జనరిక్ మందులు ఎంఆర్‌పీ ధరపై పై 70 నుంచి 80% డిస్కౌంట్తో ఇవ్వవలసి ఉంటుంది. కానీ కొన్ని సమయాల్లో అక్కడ ఎంఆర్పి ధరలకే జనరిక్ మందులు అమ్ముతున్నారు. అయితే సదరు ఎమ్మార్పీ ధరలతో అమ్మిన మందులకు బిల్లులు కూడా ఇవ్వడం లేదు. అక్కడ బిల్లులు ఇవ్వడం లేదు అనే విషయం పక్కనపెడితే... కొన్ని మెడికల్ షాపులు అసలు ఏజెన్సీల నుంచి తప్పుడు లెక్కతో మందులు తీసుకొస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఏజెన్సీ నుంచి తీసుకువచ్చిన మందులకు, అమ్మిన మందులకు సంబంధించి ఎక్కడ ఎలాంటి లెక్కలు లేని పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది.

ఆసుపత్రి ఆదాయానికి గండి కొట్టే వ్యవహారం మరో విధంగా ఉంది. సదరు జనరిక్ మందుల దుకాణంకు వచ్చే ఆదాయం నుంచి కొంత ఆసుపత్రికి చెల్లించాలి. అయితే అక్కడ లాభమే లేదంటూ ఆస్పత్రికి చెల్లించే మొత్తం కూడా క్రమంగా చెల్లించడం లేదనే విమర్శలున్నాయి. సదరు మెడికల్ షాపులలో జరిగే అక్రమాలపై ఆసుపత్రి అధికారులు తనిఖీలు చేసి నోటీసులు కూడా ఇచ్చారు. ఆ నోటీసులపై కోర్టు స్టే తెచ్చుకున్నారు. ఇప్పటికయినా నిబంధనలు పాటిస్తున్నారా అంటే... సమాధానం లేదు. ఆ విషయాలపై అధికారులు ప్రశ్నిస్తే రాజకీయ నాయకుల ఒత్తిళ్లు షరామామూలే. అక్కడి ఒకటి, రెండు దుకాణాల వెనుక తాజా మాజీ నాయకుల ప్రమేయం ఉందని చర్చ జరుగుతుంది. ఈ విషయంపై జిల్లా ఉన్న అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

**వివరణ...** జనరిక్ మందులు షాపుల పనితీరుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా... కొన్ని మెడికల్ షాపులు నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సర్ప్రైజ్ విజిట్లు చేశామని, తప్పులు పట్టుకున్నామన్నారు, ఆ మేరకు నోటీసులు ఇచ్చామని వివరించారు. ఆస్పత్రికి చెల్లించాల్సిన డబ్బు విషయంలో కూడా క్రమపద్ధతి లేదన్నారు. ఈ విషయంలో గట్టిగా మందలించడంతో ఈ మధ్యకాలంలో కొంత మొత్తం చెల్లించారన్నారు. ఇక సదరు మెడికల్ షాపులకు వచ్చే ఆదాయం ఎంత ఆసుపత్రికి చెల్లించేది ఎంత అనే విషయాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కాగా ఈ విషయంపై సరైన చర్యలు తీసుకుని పరిస్థితి చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు.

## కర్నూలు అభివృద్ధి కోసం.. 6 గ్యారెంటీలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

**6 గ్యారెంటీలే నాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్:** ఈ ఆరు గ్యారెంటీలే తనకు భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో సమానమని నాయకులు, కార్యకర్తలందరు సమిష్టిగా కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. ప్రత్యర్తులు కేవలం కులంతో రాజకీయం చేస్తారన్నారు. తాము మాత్రం ప్రజాసేవ అభివృద్ధి అనే మంత్రంతో ప్రజల్లో ఉంటున్నట్లు చెప్పారు. ప్రజలు పొరపాటు చేయకుండా టిడిపికి ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, పరిశీలకులు శ్రీనివాసమూర్తి, జనసేన ఇంచార్జ్ అర్షద్, కార్పొరేటర్ల పరమేష్, జకియా అక్సారీ, కైప పద్మలతరెడ్డి, విజయకుమారి, టిడిపి నేతలు సోమిశెట్టి నవీన్, అలిఖాన్, మన్సూర్, అబ్బాస్, సంజీవలక్ష్మి, గున్నా మార్క్, తిమ్మోజీ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇల్లులు..గాల్లో రిజిస్ట్రేషన్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మొదలుపెట్టింది. ఈ కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు ఇచ్చిన పట్టాలను వారి పేరిటే ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని ఊదరగొడుతుంది. నిజానికి దశాబ్దాలుగా ఆనాటి ఇందిరమ్మ కాలం నుండి గత బాబు ప్రభుత్వం వరకు ఏ ప్రభుత్వాలైనా పేద ప్రజలకు ఇస్తున్న పట్టాలు,ఇళ్ల విషయంలో ప్రభుత్వం ఒకసారి పేదలకు పంచిపెట్టిన స్థలాల విషయానికి వస్తే అవి వారికి సొంతం అనేది అంతిమంగా నానుడి. కానీ ఈ ప్రభుత్వంలో పేదలకు పట్టాలు ఇచ్చారు. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామంటూ ఎన్నికల స్టంట్లు వేస్తున్నారని ప్రతిపక్ష నాయకులు పేర్కొంటున్నారు. నిజంగా ప్రభుత్వానికి పేదలకు ఇచ్చిన స్థలాలపై,ఇల్లు నిర్మించాలని అంత చిత్తశుద్ధి ఉంటే ఈ పాటికి కనీసం మొదటి దశలో మొదలుపెట్టిన ఇంటి నిర్మాణాలలో కనీసం పదోవంతైనా పూర్తి చేసి ఇది పేదల ప్రభుత్వం,పెత్తందారుల ప్రభుత్వం కాదంటూ నిరూపించుకునే వారని ప్రభుత్వంపై విమర్శలు క్షేత్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. నాలుగేళ్లుగా గుర్తుకరాని గూడులేని పేదప్రజలు ప్రస్తుతం ఉన్నపలంగా నా పేదలు నా పేదలు అంటూ ప్రభుత్వం స్థానిక నేతలు కపట ప్రేమ వలకబోయడం, సచివాలయాలలో రిజిస్ట్రేషన్లు చేసి పట్టాలు ఇస్తుండడం చూస్తుంటే లబ్దిదారులు సైతం వార్డులు,గ్రామీణ ప్రాంతాల్లో అవాక్కవుతున్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణ విషయానికి వస్తే జగనన్న ఇల్లులు..గాల్లో బటన్లు అన్నచందంగా ఉంది. ప్రభుత్వ యంత్రాంగానికి,నేతలకు,ప్రైవేటు గుత్తదారుడుకి వనరులు మూడు పువ్వులు..ఆరు కాయలుగా అన్నచందంగా లోపాయికారి ఒప్పందాలు జరుగుతున్నాయని బహిరంగ ప్రశ్నగా తెలుస్తుంది..? ఏదిఏమైనా గూడులేని లబ్దిదారులు వారి సొంత గూడు కోసం ప్రభుత్వాలు చూపెడుతున్న గంపెడు ఆశలపై ఆశకి,నిరాశకి మద్య పేదోడు నిలువునీడ కోసం నలిగిపోతున్నాడనేది రాచరికం నేర్పిన రాజకీయ నాయకులు ఎరిగిన సత్యం..!

**ఇది పెత్తందారుల ప్రభుత్వం :** మాజీ ఫుడ్ కమీషన్ మెంబర్,తెదేపా సీనియర్ నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

నాలుగేళ్లుగా కేవలం 20శాతం కూడా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టలేని ప్రభుత్వం ఏదైనా ఉందంటే కేవలం వైకాపా ప్రభుత్వమే. పేదలపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈపాటికి మొదటి దశలో కొద్దో..గొప్పో..ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇచ్చేవారు. ఇది ముమ్మాటికి పేదల ప్రభుత్వం కాదు..పెత్తందారుల ప్రభుత్వమే. వారి ఆదాయ వనరులు నింపుకోవడానికి ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టారు.

## రాష్ట్ర చరిత్రలోనే ఇంటి స్థలాల పై సంపూర్ణ హక్కు కల్పించిన ప్రభుత్వం మనదే..

**(మొదటి పేజీ తరువాయి ) :** నవరత్నాల్లో భాగంగా పేద మహిళలకు ఒకటిన్నర సెంటు స్థలాన్ని సంపూర్ణ హక్కులతో కలిగిన రిజిస్ట్రేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా మండలంలో 3వేల మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఇందులో 1250 మందికి నేడు పంపిణీ చేయడం జరిగిందన్నారు.మరో 1750 మందికి త్వరలోనే సంపూర్ణ హక్కులతో కూడిన పత్రాలను పంపిణీ చేస్తామన్నారు.అలాగే బేతంచెర్లలో నీటి ఎద్దడిని తీర్చేందుకు చేపట్టిన గోరుకల్లు రిజర్వాయర్ పనులు పూర్తయి మంగళవారం ఇంటింటికి కృష్ణ జలాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇందుకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై గంగమ్మకు పూజలు నిర్వహించాలని ఆయన కోరారు.ఇక నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ తీరు చూస్తే ప్రజలకే అర్థమవుతుందని ఆయన అన్నారు.కేవలం ఎన్నికల ముందు మాత్రమే ఊర్లో తిరిగే వీరికి కనీసం ఊర్ల పేర్లు తెలుసుకునేందుకే టైం పడుతుందని ఆయన అన్నారు.వెనుకబడిన ప్రాంతానికి సాగునీరు,తాగునీరు,రహదారులు,విద్యాలయాలు తీసుకువచ్చిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు.ఏది మంచో ఏది చెడో విజ్ఞతతో ఆలోచించి మంచి చేసిన వారినే ఆశీర్వదించాలని ఆయన కోరారు.ముందుగా రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన డిజిటల్ లైబేరి భవనాన్ని జిల్లా గ్రంథాలయాలశాఖ కార్యదర్శి ప్రకాష్,నగర పంచాయతీ చైర్మన్‌లతో కలిసి ఆయన ప్రారంభించడం జరిగింది. వారితోపాటు వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ముర్తుజావలి,ఖాజా ఉసేన్, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయాధికారి మధుశేఖర్,కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, ఖాజా,పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## స్పందన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించండి

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లా అధికారులు ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టిసారించి నిర్ణీత గడువులోగ పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఏ ఒక్క ధరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యఉ తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని సమస్యలకు సరైన కారణాలతో ఎండార్స్ ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు నంద్యాల పట్టణంలోని గట్టాల్‌నగర్‌కు చెందిన ఖాదర్ బి స్థలం విషయంలో తన ముగ్గురు కొడుకులు తనతో గొడవ పడుతున్నారని సంబంధిత స్థలాన్ని విక్రయించాలని తనపై ఒత్తిడి తీసుకువస్తున్నారని సమస్య పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకునారు. ప్యాపిలి మండలం కలుచట్ల గ్రామ నివాసి లక్ష్మీదేవి తనకు గ్రామంలో 2.50 ఎకరాల భూమి ఉందని సబంధిత భూమి అన్‌లైన్ చేయించి పాస్ పుస్తకం ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. నంద్యాల పట్టణానికి చెందిన నరేష్‌కుమార్ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో సబార్డినెట్ ఉద్యోగం ఖాళీగా ఉందని ఆ పోస్టు తనకు ఇప్పించి తనను అదుకోవాలని జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. ఇంకా ఈకార్య క్రమంలో 105 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్ని వితిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

**కోసిగి, మార్చి 4 ప్రభాతవార్త :** కోసిగి పంచాయతీ వార్డు సభ్యుడు సన్నక్కి ఈరన్న తల్లి ఉలిగమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది..ఈ విషయం తెలుసుకున్న వైకాపా సీనియర్ నాయకులు సంజిపోగు మాణిక్యరాజు, యువనాయకులు రాజేష్‌లు బాదిత కుటుంబాన్ని పరమర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు..అనంతరం పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు, మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మృతురాలి అంత్యక్రియలకు సంబందించి రూ.5వేల నగదు ఆర్థిక సాయం కింద అందించారు..బాదిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.



## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

**చాగలమర్రి, మార్చి4,ప్రభాతవార్త:** స్థానిక మల్లివేముల రస్తాలోని భూమా నగర్ కాలనీలో 30 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరారు.స్థానిక కాలనీకి చెందిన రఫి,అమీర్ బాషా,రహీం,సమీర్‌లతోపాటు 30 కుటుంబాలకు ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలు తీవ్రంగా విసిగిపోయి టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నరన్నారు.వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు ముక్తకంఠంతో ఎదురు చూస్తున్నరన్నారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భూమానగర్ కాలనీలో రహదారులు,మురికి కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా,కొలిమి ఉసేన్ వలి,కొలిమి షరీఫ్,సాగర్,గుత్తి నరసింహులు,నాగూర్,అజీమ్,కరీముల్లా,అనిఫ్,టైలర్ ఖాదర్,నరసింహుడు,జెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎరుకల సంఘం జిల్లా ఉపాద్యకులుగా రాజశేఖరు

**కోవెలకుంట్ల, మార్చి 4,ప్రభాతవార్త :** ఎపి ఎరుకల సంఘం జిల్లా ఉపాద్యక్షులు పెనుగొండ రాజశేఖరును అ సంఘం ఏకగ్రీవము ఎంపిక చేశారు. కోవెలకుంట్లకు చెందిన పెనగొండ రాజశేఖరును ఎపి ఎరుకల సంఘం నంద్యాల జిల్లా ఉపాద్యక్షులుగా ఎన్నిక కావడముతో అ సంఘం సభ్యులు హర్శము వ్యక్తం చేశారు.



## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన

**చాగలమర్రి, మార్చి4,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని తెలుగుగంగ కార్యాలయం జెడ్పీ బాలుర,బాలికల పాఠశాలల్లో చాగలమర్రి సబ్‌పోస్ట్ మాస్టర్ ప్రభాకర్‌రెడ్డి,పోస్టల్ అసిస్టెంట్ మనోజ్ కుమార్‌ల ఆధ్వర్యంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పై సోమవారం అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టల్ అసిస్టెంట్ మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ప్రీమియం తక్కువ బోనస్ ఎక్కువన్నారు.డబ్బు పొదుపు వల్ల డబ్బు జమ చేయడంతోపాటు ఇన్సూరెన్స్ మరియు ట్యాక్స్ సేవింగ్స్‌కు ఉపయోగపడుతుందన్నారు.ఈ పథకానికి డిగ్రీ,డిప్లమా అర్హత కలిగినవారు,ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ పాలసీకి అర్హులన్నారు.మిగతా ఇన్సూరెన్స్‌ల కంపెనీలకు మాదిరిగా కాకుండా పీఎల్ఐ సేవలు గ్రామీణ ప్రాంతాలల్లో జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుగంగ అధికారులు,ఉపాధ్యాయులు,పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 500మంది శివస్వాములకు అన్నదానము

**నంద్యాల, మార్చి 4,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలో 500మంది శివస్వాములకు బిజేపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్తి అబిరుచి మదు అన్నదానము చేశారు సోమవారము తన కుటుంబసభ్యులులతో కలిపి స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్యక్రమము చేపట్టారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ సాక్షత్తు అ కైలాస నాదుని మాలాదరణ చేసిన వారు పరమ శివుడితో సమానమని చెప్పారు. అలాంటి వారికి అన్నదానము చేయడము నా పూర్వజన్మ సుకృతమన్నారు.

## మహిళ పై వేధింపులు కేసు నమోదు

**కొలిమిగుండ్ల, మార్చి4,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన ఎస్సీ కాలనీవాసి నాయకంటి జయమ్మ పై భర్త కుటుంబ సభ్యులు వేధిస్తున్నరన్నా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి సోమవారం వెల్లడించారు.నాయకంటి జయమ్మ భర్త చిన్న కాంతన్న భార్యను అసభ్య పదజాలంతో దూషిస్తూ వేధిస్తున్నారని అతనికి తల్లి బజారమ్మ,అన్న పెద్ద కాంతా మద్దతు పలుకుతూ కుటుంబ సభ్యులంతా కలిసి వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## రఘువీరారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

**పెద్దకడుబూరు, మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలో కంబదహాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనేత రెడ్డి గోవర్ధనరెడ్డి ఆద్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘువీరారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్బంగా గోవర్ధన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల మంత్రాలయం నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను దరఖాస్తు చేసుకున్నానని పార్టీ టికెట్టు విషయమై మంత్రాలయం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలతో కలిసి రఘువీరారెడ్డిని కలవడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా మంత్రాలయం రాజకీయాలపై చర్చించామని తనకు ఎమ్మెల్యే టికెట్టు ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధం అని రఘువీరారెడ్డికి తెలుపగా కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలతో చర్చించి మంత్రాలయం టికెట్టు విషయంలో నిర్ణయం తీసుకుంటామని రఘువీరారెడ్డి చెప్పారన్నారు. ఇప్పటి నుండే నియోజకవర్గంలోని 4మండలాల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ పురుషోత్తంరెడ్డి,జి కాంతారెడ్డి,బిఆర్ లక్ష్మిరెడ్డి,రామయ్య గారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రవాణా పై విస్తృత తనిఖీలు

**కొలిమిగుండ్ల, మార్చి4,ప్రభాతవార్త:** ఇటీవల నూతనంగా సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.జోగేంద్ర నాటుసారా తయారీ,రవాణా పై ప్రత్యేక దృష్టి సారించారు.నాటుసారా తయారీ,రవాణా,విక్రయాలను అరికట్టడమే ప్రధాన ధ్యేయంగా బనగానపల్లె సర్కిల్ పరిధిలో విస్తృత దాడులు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో కొలిమిగుండ్ల,అవుకు మండలాల్లోని పలు ప్రాంతాల్లో నాటుసారా రవాణా పై సోమవారం సెబ్ సీఐ జోగేంద్ర ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామానికి చెందిన సికిరి ఉసేని,దానమయ్య అనే ఇరువురు నిందితుల నుండి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జోగేంద్ర వెల్లడించారు.అదే విధంగా అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన గుల్లకుంట ఓబులేసు అనే నిందితుడి నుండి 30 లీటర్ల నాటుసారా,మంగంపేట తండాకు చెందిన కొర్ర పరశురామ్ నుండి 20 లీటర్ల నాటుసారా,ఓ ద్విచక్రవాహనాన్ని స్వాధీనపరుచుకున్నట్లు వెల్లడించారు.మోటర్ సైకిల్ సీజ్‌చేసి కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాటుసారా తయారీ,రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచామని నిబంధనలు అతిక్రమించిన వారి పై కఠినతరమైన కేసులు నమోదుచేస్తామంటూ సీఐ జోగేంద్ర ఈ సందర్భంగా వెల్లడించారు.ఎక్కువ కేసులు నమోదైన వ్యక్తుల పై పీడీ యాక్ట్ నమోదు చేస్తామంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ విజయ్‌కుమార్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళపట్టాల పంపిణి

**బండిఆత్మకూరు, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం పేదల అభివృద్ధి కోసం యోచిస్తున్నారని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధి పనులు చేపడుతూ కుల, మత వర్గ బేదం లేకుండా పారదర్శక పాలన అందజేస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పేదలకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం సోమవారం మండలంలోని పార్నపల్లె గ్రామంలో టిటిడి కళ్యాణ మండపంలో ఇళ్ళపట్టాల పంపిణి కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో 1250 మంది లబ్దిదారులకు ఇళ్ళపట్టాలు పంపిణి చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత వర్గ బేదాలు లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌ది అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను 90 శాతం పూర్తిచేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో జగన్‌ను ముఖ్యమంత్రిని, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పేదింటి బిడ్డను ఉన్నత చదువులు చదివించాలన్న ఉద్దేశ్యంతో విద్యారంగంలో పెనుమార్పులు తీసుకువచ్చి విద్యాకానుక, విద్యాదీవెన, విద్యావసతీ అనే గొప్ప కార్యక్రమాలు చేపట్టారన్నారు. లబ్దిపొందిన ప్రతి కుటుంబం మళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందన్నారు. అంతకు ముందు మండలంలోని సంతజూటూరు, బోజనం, బండిఆత్మకూరు, వెంగల్‌రెడ్డిపేటీ, నారాయణపురం, చిన్నదేవులాపురం, పార్నపల్లె గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోదాములను ప్రారంభించారు. 10 గోదాములకు సుమారు రూ.7 కోట్లతో నిర్మించామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 16న జాతీయ లోక్ అదాలత్

**ఆదోని లీగల్, మార్చి 4,ప్రభాతవార్త :** ఈ నెల 9వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను 16వ తేదీకి మార్చినట్లు రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ నిర్ణయించిందని రెండవ అదనపు జిల్లా జడ్జి పిజె సుధా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 9న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ మహాశివరాత్రి పురస్కరించుకుని వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సమస్యల సాదన కోసం ఉపాది సిబ్బంది నల్లబ్యార్జీలతోనిరసన

**కోవెలకుంట్ల, మార్చి 4,ప్రభాతవార్త :** దేశచరాష్ట్రంలోని వ్యవసాయకూలీలకు పని కల్పిస్తు వారి పోషనకు ఎంతో శ్రమిస్తున్న ఉపాది సిబ్బంది తమ సమస్యలసాదన కోసం నల్లబ్యార్జీలు దరించి తమ నిరసనను తెలిపారు.సోమవారము రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాది సిబ్బంది కంప్యూటరు అపరేటర్లు, టెక్నికల్ అసిసెంట్లు నల్ల బ్యార్జీలతో నిరసనకు దిగారు. అందులో బాగంగ కోవెలకుంట్ల మండలంలోని టెక్నికల్ అసిస్టెంట జయబారత్‌రెడ్డి నేతృత్వంలో నల్ల బ్యార్జీలు దరించి తమ నిరసన తెలిపారు. తమ జీతభత్యాలతో పాటు ప్లేస్కేలు అమలు చేయలని డిమాండులతో వారు నిరసన తెలిపారు.

## కుల,మతాలకు అతీతంగా జీవించడమే ఆనందదాయకం..!

**– సామూహిక వివాహాలకు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు,ప్రజా సేవకుడు ఎల్లార్తి మల్లికార్జున**

**హొళగుంద, మార్చి 4,ప్రభాతవార్త :** ప్రజలందరు కుల,మతాలకు అతీతంగా కలసిమెలసి జీవించడం చాలా ఆనందంగా ఉందని తెదేపా ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు,ప్రజా సేవకుడు ఎల్లార్తి మల్లికార్జున,యువ నాయకులు తిమ్మప్ప,అర్జున్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో శివస్వాముల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వివాహాలకు ముఖ్యఅతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శివస్వాములు మల్లికార్జునతో సహా వారి సోదరులు తిమ్మప్ప,అర్జున్‌లకు ఘనస్వాగతం పలికి శాలువా,పూలమాలతో సన్మానించారు. వధూవరులను ఆశీర్వదించి రూ.10వేలు,ఒక క్వింటం బియ్యం,ఒక క్వింటం బెల్లం శివస్వాములకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వధూవరుల బంధువులు,కుటుంబ సభ్యులు,స్నేహితులు,అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## డాక్టరు పేరా శ్రీదరరెడ్డి తండ్రి మృతి పలువురి సంతాపము

**కోవెలకుంట్ల, మార్చి 4,ప్రభాతవార్త :** పట్టణ తెలుగు దేశం నాయుకులు డాక్టరు పేరా శ్రీదరరెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి(75) అదివారము అర్థరాత్రి మృతి చెందారు గత కొంత కాలంగా ఈయన కర్నూల్లో చికిత్స పొందతతూ అదివారము రాత్రి తుది శ్వాస విడిచారు. ఈయన పార్థివ దేహమును కోవెలకుంట్ల పట్టణంలోని పేరా నగరుకు తరలించగా అక్కడ పలువురు నాయకులు సంతాపము తెలిపారు అందులబాగంగా కాంగ్రెస్ నాయకుడు అయన మృతికి సంతాపము తెలిపారు. సోమవారము సాయంత్రము అయనను పేరా బిల్డింగు వద్దనే పూడ్చారు,

## రామళ్లకోటలో వైకాపా నాయకులు తెదేపాలో చేరిక

**--వైకాపా నుంచి 150 కుటుంబాలు తెదేపాలో కెఇ శ్యాంబాబు సమక్షంలో చేరిక...**

**వెల్దుర్తి, మార్చి4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామళ్లకోట గ్రామంలో వైకాపా నాయకులు,మాజీ సర్పంచ్ రామస్వామి సోమవారం తన కుటుంబీకులతో కలిసి పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.తెదేపా జిల్లా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,సూదేపల్లి జయరాయుడు, అమర్‌నాథ్‌గౌడ్ పార్టీ కార్యకర్తలతో కలిసి కెఇ శ్యాంబాబు రామళ్లకోటకు చేరుకోగానే స్థానిక నాయకులు రామక్రిష్ణఆచారి, శశి,బాబుగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి,పార్టీలో చేరుతున్న రామస్వామి కుటుంబీకులు పూలు,బాణసంచాతో ఘనస్వాగతం పలికారు.రామళ్లకోటలో ఏర్పాటుచేసిన పార్టీ జెండాను శ్యాంబాబు ఆవిష్కరించారు.అనంతరం రామస్వామి ఇంటికి ఆయనతో కలిసి భారీ ర్యాలీ చేసుకుంటూ వెళ్లి పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్,స్థానిక ఎమ్మెల్యే పరిపాలన తనకు నచ్చక తాను స్వచ్ఛందంగా తెదేపాలోకి 150 కుటుంబాలతో చేరానన్నారు.తనను ఎవరు ప్రలోభ పెట్టలేదన్నారు.రాబోవు ఎన్నికల్లో కెఇ శ్యాంబాబు గెలుపుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వరరెడ్డి, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,రామక్రిష్ణఆచారి,సూదేపల్లి జయరాయుడు,అమర్‌నాథ్‌గౌడ్,, శశి,బాబుగౌడ్,చంద్రశేఖర్‌రెడ్డి,రామచంద్రనాయుడు,యం.బజారు,సుధాకర్‌గౌడ్,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై జరిగిన అత్యాచారాలు నిరసిస్తు నారీశక్తి వందన్



**నంద్యాల, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమబెంగాల్‌లో సందేశ్ ఖలీలో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తు నారీశక్తివందన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో భారతీయ జనతాపార్టీ మహిళా సాధికారతకు చేసిన కృషి సంక్షేమ పథకాలు సంస్కరణలు పశ్చిమ బెంగాల్‌లో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తు నారీశక్తి వందన్ కార్యక్రమం అభిరుచి మధు అధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు దాదాపు 500 విద్యార్థినిలతో టౌన్ హాల్ నుండి శ్రీనివాససెంటర్, సంజీవనగర్ గేట్ వరకు 2 కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించారు. భారతీయ జనతాపార్టీ నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతీ అధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో నారీశక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా 2కె మారథాన్ బిజెపి జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనితా శ్రీనివాసన్ రాష్ట్ర మహిళా మోర్చా నిర్మలా కిశోర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూచనల మేరకు నారీశక్తివందన్ కార్యక్రమంలో భాగంగా రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ 2కె వాక్ కార్యక్రమాన్ని 500 మంది విద్యార్థులతో బత్తిని స్వాతీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సురవరం గీతామాధురి, అభిరుచి మధు, రామకృష్ణ విద్యాసంస్థ అధినేత రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా నాయకులు మధుర, శ్రీవాణి, సౌజన్య, శ్రీజ్యోతిలు పాల్గొన్నారు. బిజెపి సీనియర్ నాయకుల మేడం మురళీధర్, కశెట్టి కృష్ణమూర్తి, డా.ఇంటి ఆదినారాయణ, గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, శివసాయి, ఉపేంద్ర, లక్ష్మీరెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్ష నిర్వహించాలి

**కర్నూలు విద్య, మార్చి 4, ప్రభాతవార్త:** 2015 నుంచి 2021 వరకు సెమిస్టర్ విధానంలో మిగిలిన పరీక్షలకు మెగా సప్లిమెంటరీ పరీక్ష నిర్వహించాలని రాయలసీమ యూనివర్శిటి రిజిస్ట్రార్ అంకన్నకు ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లాలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 2015 విద్యాసంవత్సరంలో మొదట్లోనే అన్ని యూనివర్శిటిల్లో సెమిస్టర్ విధానం తీసుకురావడంతో డిగ్రీ చదివే విద్యార్థులకు 6 నెలలకు ఒకసారి సెమిస్టర్ పరీక్ష నిర్వహించేవారు ఈవిధంగా పరీక్షలు నిర్వహించడం వల్ల చాల మంది విద్యార్థులు ఫెయిల్ అవడం జరిగింది. గతంలో డిగ్రీ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే ఎప్పుడైనా రాసుకునే విధానం ఉండేది. కానీ సెమిస్టర్ విధానం వచ్చిన తరువాత కేవలం మూడు సంవత్సరాలలోనే ఫెయిల్ పరీక్షలు పూర్తిచేసుకోవాలని నిబంధనలు పెట్టడంతో విద్యార్థులు వారి విద్యను పూర్తిచేసుకోలేకపోతున్నారని రాయలసీమ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో పేద బడుగు బలహీన విద్యార్థులే ఎక్కువగా చదువుతున్నారని పేర్కొన్నారు.

## నంద్యాలకు బయలుదేరిన ఉత్సవమూర్తులు

**మహానంది, మార్చి 4, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహాశివ రాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర ఉత్సవమూర్తులు నంద్యాలకు బయలుదేరి వెళ్లారు. వేదమంత్రోశ్చరణ మంగళవాయిద్యాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం నంద్యాలలోని బ్రహ్మనందీశ్వరస్వామిని ఆహ్వానించడానికి కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరుడు బయలుదేరి వెళ్లారు. నంద్యాలలో ఉన్న బ్రహ్మనందీశ్వరస్వామి వారిని మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో భాగంగా కళ్యాణికి పెళ్లి పెద్దగా ఆహ్వానించడానికి వెళ్లారు. ఈకార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, కూరగాయల ప్రసాద్, ఆలయ ఏఈఓ మధు, ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్యునికి అండగా నిలిచిన పత్రిక వార్త-ఎంఆర్‌పిఎస్



**వెల్దుర్తి,మార్చి4,ప్రభాతవార్త :** సామాన్యునికి అండగా నిలిచిన పత్రిక వార్త జాతీయ తెలుగు దినపత్రిక అని ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లాఅధ్యక్షులు రెడ్డిపోగుభాస్కర్,ఎంఎస్‌పి జిల్లాఅధ్యక్షులు సుభాష్‌చంద్ర అన్నారు.స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహం ఆవరణలో సోమవారం వారు వార్త-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేదిశగా నిరంతరం శ్రమించే దినపత్రిక వార్త అన్నారు.కుల,మత,పార్టీలకు అతీతంగా సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొందిన పత్రికగా వార్తకు పేరుందన్నారు.నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక వార్త అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాయకంటి దేవరాజు,ఎంఎస్‌పి పత్తికొండ మండల అధ్యక్షులు ఎం.మనోహార్,వార్త పాత్రికేయుడు షేక్.అమీర్,చిన్నారి అర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ జర్నలిస్టులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



**పెద్దకడుబూరు,మార్చి 4,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల అర్హులైన జర్నలిస్టులందరికి 3సెంట్ల ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారని అయితే నేటి వరకు అది అమలు కాలేదని ఎన్నికల కోడ్ వచ్చేలోపు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీనియర్ పాత్రికేయులు బొగ్గుల ఈరన్న,జగతప్ప పుల్లయ్య,భీమన్న,రామన్న,ఎంసి నారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఏపియుడబ్ల్యుజె ఆద్వర్యంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్ సురేష్‌బాబును కలిసి విలేకర్లు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి 3నెలలైనా నేటివరకు పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వం తమకు సహాయం చేస్తుందని ఎంతో ఆశతో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఒకవైపు ఎన్నికల కోడ్ సమీపిస్తుండడంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందుతాయో.. లేదో..అన్న ఆందోళన విలేకర్లలో ఉందని ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు చొరవ చూపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు 3సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విలేకర్లు మల్లికార్జున,ఏలియస్,లింగమూర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి



**తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త :** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం ఆద్వర్యంలో రైతులు సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ వర్షాలు పడకపోవడంతో పంటలు పండకపోవడంతో కూలీలు,వ్యవసాయ కూలీలతో సహా సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా గ్రామాలలో ఉపాధి పనులు లేకపోవడంతో బ్రతుకుతెరువు కోసం వలసలు వెళ్లారని వారు అధికారుల ఎదుట వాపోయారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు కారణంగా ఇక్కడ పంటలు పండలేదన్నారు. వర్షాల మీద ఆధారపడిన రైతులు వర్షాలు పడకపోవడంతో పంటలు చేతికి రాలేదన్నారు. కరువు మండలంగా ప్రకటించాలని పలుమార్లు రాస్తారోకో,ధర్నా,ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## తాయమ్మ గుడిని కాపాడాలి



**ఆదోని రూరల్,మార్చి 4,ప్రభాతవార్త :** తాయమ్మ అవ్వ గుడిని కాపాడాలని విహెచ్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో విహెచ్‌ఎస్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండగిరి పంచాయతీలో క్వారీ వెనుక ఉన్నటువంటి సర్వేనంబర్ 430లో గల తాయమ్మ గుడిని కొంతమంది పడగొట్టి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని వందల ఏళ్ల నాటి గుడిని ఏ విధంగా పడగొడతారని వెంటనే ఎవరైతే ఆ గుడిని పడగొట్టాలని ప్రయత్నిస్తారో వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా కబ్జా కోర్లు దేవాలయాలు,గుడులను పడగొట్టే స్థాయికి వచ్చారంటే వారి వెనుక రాజకీయ హస్తం ఏ విధంగా ఉందో ఒకసారి గమనించాలన్నారు. ఇతర మతాల మందిరాల జోలికెళ్లే సాహసం చేస్తారా..కేవలం హిందూ దేవాలయాలపై మాత్రమే కన్నేసి ఆక్రమించుకుని రియల్ దందాకు పాల్పడుతున్న ఘరానా మోసగాళ్లు ఈ మద్యకాలంలో పెరిగిపోతున్నారని అలాంటి వారికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉంటున్నాయని వారన్నారు. కావున వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ శివనారాయణశర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో విరాట్ హిందుస్థాన్ సంఘం సభ్యులు కట్టేగర్ అశోక్,మీనాక్షినాయుడు,కె జోకేష్,గంగాధర్,చిన్న అంజి,మహానంది,తిరుమల నరసింహ,రవి,వెంకటేష్,ఈరన్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శశికళ కృష్ణమోహన్

:- బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్



**ఆలూరు,మార్చి 4,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం,కుంకుమార్చన, ఆకుపూజ,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. శివమాల ధరించిన శివస్వాములకు తీర్థప్రసాదాలను వారు అందచేశారు.

## భక్తుల ఆరాధ్య దేవుడు పంచలింగేశ్వరుడు..

:- ఉత్సవాలకు ముస్తాబైన శ్రీగిరి క్షేత్రం :- ఈ నెల 8 నుండి ఉత్సవాలు ప్రారంభం



**ఆస్పరి,మార్చి 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సమీప కొండల్లోని శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వరుడు భక్తుల ఆరాద్య దేవుడిగా వెలుగొందుతున్నాడు. అయితే ఈ పంచలింగేశ్వరుడు మహిమలతో పాటు ఐశ్వర్యం,ఆరోగ్యం,జ్ఞానం,మోక్షం,సంతానం కలిగించేవారని పూర్వపెద్దలు చెబుతున్నారు. శ్రీగిరి క్షేత్రంలో మూడున్నర అడుగుల ఎత్తులో నవగ్రహాలను ఎక్కడా లేని విధంగా సతీసమేతంగా వాహనాలపై ప్రత్యేక మంటపాల్లో నిర్మించబడింది. ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసనాయన,గ్రామపెద్దలు తెలిపారు. ఈ ఉత్సవ వివరాలు ఇలావున్నాయి. 8న శుక్రవారం ఉదయం 6గంటలకు సహస్రగరిక పుష్ప సాహిత్య గణపతి హోమం,మద్యాహ్నం 2గంటల నుండి శ్రీ పార్వతి పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను బిణిగేరి గ్రామంలోని రామిరెడ్డి చంద్రారెడ్డి ఇంటి నుండి పల్లకిలో భాజాభజంత్రీల మద్య నందికోలు,భూచక్రపు గొడుగుల,గడస్థంభం గ్రామోత్సవంగా జరుపుకొని శ్రీగిరి క్షేత్రం చేరుకుంటుంది. రాత్రి 9గంటలకు విజయభారతి నాట్యమండలి సురభి హైదరాబాద్ వారిచే భక్తప్రహ్లాద,భూకైలాస్,లక్ష్మన్న యాదవ్ ఆద్వర్యంలో ధుర్యోదన మాయసభ ఏకపాత్రాభినయం జరుగును. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయమున శ్రీగిరి జ్యోతి దర్శనం జరుగును. అనంతరం అభిషేకాలు నిర్వహిస్తారు. 9న శనివారం రాత్రి 1గంటకు అభిషేకం,తెల్లవారుజామున 4గంటలకు గంగపూజ,గురుబిడ్డలకు కంకణాధారణ,ఉదయం 6గంటలకు లక్ష్మీనారాయణ హోమం,9గంటలకు గొరవయ్యల పాలపూజ,ఉదయం 11.15కు మేషలగ్నం నందు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తారు. 12.30కు చిగిలి గ్రామానికి చెందిన నాగలింగయ్య స్వామి వారిచే వీరభద్రస్వామి వేషాధారణ,2గంటలకు భక్తుల గండాదీపం,3గంటలకు అంబలి ప్రసాదం,సాయంత్రం 4గంటలకు స్వామి వారి పల్లకోత్సవం గంధంతో,శ్రీగిరి ప్రదక్షణము అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు స్వామి వార్ల ఉయ్యాల సేవ,9గంటలకు విజయభారతి నాట్యమండలి సురభి హైదరాబాద్ వారిచే పాతాళభైరవి నాటక ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఉండును. 10న ఆదివారం ఉదయం 5గంటలకు శ్రీ పంచలింగేశ్వర స్వామి అభిషేకం,మహాగణపతి,లలితాహోమం, తీర్థప్రసాదాలు అందచేస్తారు. రాత్రి 9గంటలకు విజయభారతి సురభి హైదరాబాద్ వారిచే మాయబజార్ నాటక ప్రదర్శన జరుగుతుంది. మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలకు గ్రామచుట్టుపక్కల ప్రజలే కాకుండ తెలంగాణ,కర్ణాటకల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకుంటారు. ఈ మూడురోజుల పాటు బిణిగేరి గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ ఉత్సవాలకు శ్రీగిరి క్షేత్రాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**తుగ్గలి,మార్చి 4,ప్రభాతవార్త :** తుగ్గలిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆదెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ ప్రాథమిక ఆరోగ్య,విద్య,విద్యుత్,ఆర్‌డబ్ల్యుఎస్,ఎన్‌ఆర్‌ఈజిఎస్,అంగన్‌వాడీలతో పాటు మరిన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వ్యవసాయ శాఖ అధికారి పవన్‌కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని పంట నమోదు వివరాలను ప్రతి గ్రామంలోని ఆర్‌బికె నందు సూచిక బోర్డు నందు ప్రచురించడం జరిగిందన్నారు. దీంతో రైతులు ఏవైన సమస్యలుంటే తమకు తెలియజేస్తే వాటిని సరిచేయడం జరుగుతుందన్నారు. వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని చిన్నారులకు 98శాతం పల్స్‌పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు. అలాగే పలు గ్రామాల్లో డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉండడంతో అక్కడక్కడ డెంగ్యూ,మలేరియా, వైరల్ ఫీవర్‌లు రావడం జరిగిందన్నారు. దీంతో పంచాయతీ అధికారులు గమనించి నీరు నిలవకుండ డ్రైనేజీ కాలువల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే హాస్పిటల్‌లో మలేరియా టైఫాయిడ్,ప్లేట్స్ షుగర్, దగ్గు వంటి పరీక్షలకు ఉపయోగపడే అత్యాధునిక పరికరాలు హాస్పిటల్‌కు రావడం జరిగిందన్నారు. దీంతో ఆ రోగాలకు సంబంధించిన పరీక్షలు మన హాస్పిటల్‌లోనే చేయడం జరుగుతుందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంతు మాట్లాడుతూ మండలంలో వర్షాలు తక్కువగా కురవడంతో రాబోయే రోజులలో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని దీంతో గ్రామాలలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. పంచాయతీ అధికారులు అనంతరం జడ్‌పిటిసి పులికొండ నాయక్ మాట్లాడుతూ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజల సమస్యలు పరిష్కారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. వాటిని ప్రజలకు అందించే పూర్తి భాద్యత అధికారులపైనే ఉందన్నారు. ఎంపిడిఓ విజయలక్ష్మి,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి,ఎర్రనాగప్ప, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,తహశీల్దార్ షర్మిల,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంతు,ఏపిఎం రాధాకృష్ణ,ఏపిఓ రామకృష్ణ,ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా శంఖరావం కార్యక్రమం నిర్వహించిన రాయలసీమ సలాం

– ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల పై ప్రజలకు అవగాహన



**బనగానపల్లెరూరల్,మార్చి4,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షులు రాయలసీమ సలాం సోమవారం బనగానపల్లె పట్టణంలోని 83వ బూత్ పరిధిలో తేదేపా శంఖరావం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు యూనిట్ ఇన్‌చార్జ్ రాయలసీమ సలాం ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు.అలాగే ఈ సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని వారికి తెలియజేశారు.ముఖ్యంగా నిరుద్యోగ యువత కోసం 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు వారికి నెలకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి కూడా తేదేపా అధికారంలోకి రాగానే అందజేస్తామన్నారు.అదే విధంగా పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు రాష్ట్రంలోని ప్రతి రైతన్నకు ఏడాదికి రూ.20వేలు అందించి రైతన్నలను ఆదుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఇంతేకాకుండా ప్రతి పేదవాడికి ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా తేదేపా ప్రభుత్వం అందజేస్తుందన్నారు.అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు చొప్పున ఇవ్వడంతోపాటు వారు ప్రయాణించేందుకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.కావునా రానున్న ఎన్నికల్లో తేదేపాకు ఓటువేసి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## వైభవంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు



**కొలిమిగుండ్ల, మార్చి 4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో ప్రసిద్ద శ్రీ సిద్దరామేశ్వరస్వామి ఆలయం నందు నూతన విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజా, అష్టోత్తర నామావళి,కలశ ప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.శ్రీ సిద్ది వినాయక,పార్వతి వర్ధితిని ఆదిత్యాది నవగ్రహ ప్రతిష్ఠలతోపాటు గంగమ్మ,నందీశ్వర,ధ్వజస్తంభం,స్థిరబింబ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు,కుంభాభిషేకం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.బుధవారం వరకు ఈ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆలయంలో పెద్దఎత్తున పూజలు నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి రూ.1.20 సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఆర్థిక మంత్రి



**బేతంచెర్ల,మార్చి4,ప్రభాతవార్త:** బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన కురువ రఘు అనే బాలుడు కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.1.20లక్షల చెక్కును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సోమవారం ఆయన స్వగృహం నందు అందజేశారు.రఘు అనారోగ్యంతో వైద్యశాలలో చేరి కోలుకోలేక మృతి చెందారు.వైద్యం కోసం కుటుంబం చేసిన ఖర్చులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేయించిన నిధుల చెక్కును రఘు తండ్రి తిమ్మరాజుకు అందజేయడం జరిగింది.వారితోపాటు నాగరాజు,వైసీపీ నాయకులు ఉన్నారు.

## ఆర్యోశ్రీని సద్వినియోగం చేసుకోండి-డిప్యూటీ డైరెక్టర్



**జూపాడుబంగ్లా, మార్చి 4, ప్రభాతవార్త :** అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరోగ్య శ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామనాథ్ పేర్కొన్నారు. జూపాడుబంగ్లాలో రెండవ రోజైన సోమవారం ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్న కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆయుస్మాన్ భారత్- ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత చికిత్సలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. లక్షలు వెచ్చించి వైద్యం పొందలేని అనేక మంది పేదలు,మధ్యతరగతి కుటుంబాల దీనస్థితి గమనించి సిఎం జగన్ ఒక్కోక కుంటుబానికి రూ.25 లక్షలు, ఆయుస్మాన్ భారత్ కింద మరో 10 లక్షల రూపాయాల వైద్యం పొందవచ్చారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంఫిణీని ఆరోగ్యకార్యకర్త, వాలంటీర్‌తో కలిసి పంఫిణీ చేయాలన్నారు. జూపాడుబంగ్లా పిహెచ్‌సికి మంజూరైన 890 ఆరోగ్యశ్రీ కార్డులకు గాను 630 కార్డులను లబ్దిదారులకు అందజే యడం జరిగిందని, మిగిలిన కార్డులు త్వరగా పంఫిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారికి సూచించారు. జిల్లాలో 2.33లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఇంకా చుక్కలు వేయించుకోని పిల్లల కోసం వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. 100 శాతం పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. పోలియో రహిత సమాజంగా తీర్చిద్దిడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునిత, వైద్యాధికారి గంగాధర్,సిహెచ్ఓ వహాబ్, హెల్త్ సూపర్‌వైజర్లు రాముడు, విజయలక్ష్మమ్మ,సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతానికి కృషి



**చాగలమర్రి,మార్చి4,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయడానికి యువకులను కలిసి పార్టీ విధివిధానాలను వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు,వార్డు సభ్యులు వలిసారిగా షరీఫ్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని చింతలచెరువు,పెద్దవంగలి,చిన్నవంగలి గ్రామాల్లో పార్టీ ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించారు.స్థానిక నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ విధివిధానాలను వివరించి పార్టీలోకి పెద్ద సంఖ్యలో యువతను ఆహ్వానిస్తామన్నారు.మరో రెండు నెలల్లో ఎన్నికలకు ప్రతిఒక్కరు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించారని ఈ పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు.అందువల్ల ప్రతిఒక్కరు ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించకుండా ఈ రెండు నెలలు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారు షరీఫ్,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,బబ్లూ,విద్యాకమిటీ చైర్మన్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కర్నూలుకలెక్టరేట్,మార్చి4,ప్రభాతవార్త:** రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం మాదిగ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగకు డీసీసీ అధ్యక్షులు బాబురావు కాంగ్రెస్ పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని రాష్ట్రంలో మరియు దేశంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నా శయశక్తుల కృషి చేస్తానని జాతీయ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బాగుంటుందని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్తా,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్య బలోపేతానికి కృషి చేయండి..

:-ఆదర్శ పాఠశాలలో పిల్లలను చేర్పించండి..



**కోసిగి, మార్చి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేసి పై తరగతులకు సంబంధించి ఆదర్శ పాఠశాలలో పిల్లలను చేర్పించేలా కృషి చేయాలని మండల విద్యాధికారి-2 నాగేశప్ప, ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డిలు అన్నారు.. సోమవారం కోసిగిలోని ఏపి మోడల్ పాఠశాలలో ఎంఈవో-2 నాగేశప్ప అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది నుండి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి పరీక్షలకు సంబంధించి పిల్లలకు స్టడీ అవర్స్ నిర్వహించి పరీక్షలకు ఎటువంటి భయం లేకుండా సిద్దం చేయాలన్నారు.. అంతేకాక రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రలుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్డి, ర్యాంప్స్, విద్యుత్ తదితరవి పెండింగ్ లేకుండా సమకూర్చుకోవాలన్నారు.. అనంతరం ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంకు గానూ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతుందని తెలిపారు.. కావున ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 3వ తేది నుండి 31వ తేది లోపల దరఖాస్తును చేసుకోవాలని, ఇందుకు మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు తమ పాఠశాల విద్యార్థులను ప్రవేశ పరీక్షలకు సిద్దం చేయాలని కోరారు.. ఇందుకు సంబందించి పనివేళల్లో మిగతా వివరాలను తెలుసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు, మోడల్‌స్కూల్‌సిబ్బంది, పాల్గొన్నారు..

# జనసేన, టిడిపిని వీడి 120 కుటుంబాలు వైసీపీలో చేరిక

## -నేను నాన్ లోకల్‌ను కాదు మీబిడ్డను ఆశీర్వదించండి
## -ప్రతిపక్షాలు కలిసి వచ్చినా వైసీపీ విజయం తథ్యం -ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం,మార్చి4, ప్రభాతవార్త:** పట్టణంలోని 3, 5 వార్డుల నుండి 120 కుటుంబాలు అయా వార్డు కౌన్సిలర్లు సమ్మద్, హరిఫ్‌నాయక్, బషిద్, ఫైలట్, అదిల్, కరిము ల్లా, మాబుసా నాయకత్వంలో బిలాల్, జాకీర్, అక్రమ్, సోహెల్, మున్నా, హుశేన్‌ఖాన్, మహమ్మద్ రఫీ, షషుద్దిన్, ఫరూక్, జాఫర్, మాబాషలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి హృదపూర్వకంగా ఆహ్వానం పలికారు. అధిక సంఖ్యలో యువత జగనన్న ధైర్యానికి, నాయకత్వానికి పారదర్శక పాలనకు అకర్షితులై టిడిపి జనసేన పార్టీని వీడి వైసీపీకి రావడం సంతోషంగా ఉందన్నారు. యువత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వెల్లువలా తరలిస్తుంటే రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభంజనం ముందే తెలుసో ్తంది దన్నారు. ఎటువంటి అంజెండా లేకుండా కేవలం వారి వ్యక్తిగత అజెండాలతో టిడిపి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలు ఎన్నికలకు వస్తున్నాయని వారందరికి జగనన్నను ఓడించాలని కక్షపూరిత అజెండానే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భవిష్యత్తులో ఏమి చెప్పారని కేవలం ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈజగనన్న దేవుని దీవెనలు అందరి ఆశీర్వాదంతో ముందుకెళ్తున్నారని యువత బ్రతికితే జగనన్నలా బ్రతకాలని ఏవరికి తలవంచక ధైర్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వైసీపీలోకి రావడం అభినందనీయం అన్నారు. జగన్నను ఢోకొట్టాలంటే టిడిపి, జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలంతా కలిసి వచ్చినా ఏ శక్తులు ఏమిచేయలేవన్నారు. నంద్యాలలో శిల్పాకుటుంబాన్ని ఓడించేందుకు అనేక శక్తులు ఏకమవుతున్నాయని తనను నాన్ లోకల్ అంటూ చెప్పడం ఎంతవరకు సమంజసమో తెలుసుకోవాలన్నారు. నంద్యాల్లో 35 సంవత ్సరాలు ఉంటే రాజకీయ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందరి ఆశీర్వాదంతో నేడు బిడ్డ శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సేవలు అందిస్తున్నారన్నారు. శిల్పా కుటుంబం బయటివారు అని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. వైసీపీలో ఉన్నప్రతి ఒక్కరు సమానమేనని ఎటువంటి తారతమ్యం లేవన్నారు. తాను కేవలం మీ అందరి తరుపున ప్రతినిధిగా మీ గళం వినిపించేవాడినన్నారు. శిల్పా కుటుంబం, శిల్పా కార్యాలయం ఎల్లప్పుడు మీకు స్వాగతం పలుకుతుందని ఎటువంటి సమస్య వచ్చినా నిర్భయంగా రావచ్చని తెలిపారు. తనపై సీనియర్ నాయకులు పోటీచేస్తు ప్రజల వద్ద వెళ్తున్న సందర ్భంలో టిడిపి నాయకులను నంద్యాలకు ఏమిచేశారో నిలదీయాలని ప్రశ్నించాలన్నారు. సీనియర్ నాయకుడిగా అనేక పర్యాయములు పదవులు పొందినా నంద్యాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆశీర్వాదాలు ముక్కుమ్మరించాలని మా గెలుపుకు సహకరించాలని కోరారు.

# బనగానపల్లె టీడీపీలోకి భారీగా వలసలు



**బనగానపల్లెరూరల్, మార్చి4,ప్రభాతవార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో భారీగా తేదేపాలో చేరికలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో వైకాపాను వీడి తేదేపాలో చేరిన వారికి సముచి స్థానం కల్పిస్తామని అలాగే రానున్న 50రోజులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరు సమిష్ఠిగా కృషి చేసి ఈ వైకాపా అరాచక పాలనకు అంతం పలికి ప్రజా ప్రభుత్వమైనా తేదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గత కొద్ది రోజులుగా బనగానపల్లె నియోజవర్గం పరిధిలోని బనగానపల్లె, సంజామల, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, అవుకు మండలాల్లోని కీలక వైకాపా నేతలతోపాటు క్రియాశీలక కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌ల తోపాటు పలు గ్రామాల సర్పంచ్‌లు కూడా బనగానపల్లె తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి మద్దతుగా వైకాపాను వీడి తేదేపాలో చేరడం గమనార్హం. ఇందులో భాగంగానే సోమవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు జరిగిన చేరికల కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి మంద విజయ్ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల పట్టణంలోని ఎస్సీ మాదిగపేటకు చెందిన శ్రీకాయ చిన్నపుల్లన్న, గుంతల తిరుపాల్, పాములేటి రవికుమార్, గుంతల ఓబులేసు, చెంచుగాళ్ల ఆంజనేయులతోపాటు మరో 32 మంది వైకాపాను వీడి తమ కుటుంబాలతో సహా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో సైకిలెక్కారు. తేదేపాలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి స్వయంగా తేదేపా కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తేదేపాలో చేరిన వారికి పార్టీ అధికారంలోకి రాగానే సముచితస్థానం కల్పిస్తామని వారికి భరోసానిచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వాలంటీర్ల వ్యవస్థతో సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని నిధులులేక తగిన హోదా, గౌరవంలేక సర్పంచ్‌ల పరిస్థితి దయనీయంగా మారిందని వారు అన్నారు. గత తేదేపా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల, ఆకుమల్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ వచ్చేలోపు.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**కర్నూలు, మార్చి 04, ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ వచ్చే లోపు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే.నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవ సలహాదారుడు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ రిపోర్టర్లు ప్రకాష్, మంజునాథ్ యాదవ్ కోరారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం నిజంగా అభినందనీయం అన్నారు. అందులో భాగంగానే అధికారులు జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు అన్నారు. దీంతో జిల్లాలో 360 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ నెల 15 లోపు ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో జర్నలిస్టులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. గతంలో కూడా జర్నలిస్టులకు డబుల్, త్రిబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయిస్తామని అర్హుల జాబితా కూడా ప్రకటించారని, అయితే తీరా ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారి పోవడంతో జర్నలిస్టుల ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రావడం అందరూ హర్షం వ్యక్తం చేశారన్నారు. అయితే ఎన్నికల కోడ్ దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు స్థలాల పంపిణీ ప్రక్రియ ముందుకు సాగడం లేదన్నారు. అధికారులు జర్నలిస్టుల పై దృష్టి సారించి కోడ్ వచ్చే లోపు ఇళ్ళ స్థలాలు అందజేయాలని కోరారు. జర్నలిస్టుల వినతి పై స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ.. గార్గేయపురంలో స్థలం ఫైనల్ చేయడం జరిగిందని, అందులో ఒకరికి మైనింగ్ కోసం లీజుకు ఇవ్వడం జరిగిందని, దాన్ని కూడా రద్దు చేయమని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. కర్నూలు ఆర్డీఓ, తహశీల్దార్‌తో మాట్లాడి వెంటనే ఫైల్ పెట్టాలని ఆదేశించారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సెక్రెటరీకి ఫైల్ పెట్టాలని డీఆర్వో, మైనింగ్ డీడీని ఆదేశించారు. మైనింగ్ లీజు రద్దు చేస్తూ ఆదేశాలు రాగానే ఇళ్ళ పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో ఉన్న ప్రతి అక్రిడేషన్ జర్నలిస్టులు ఇంటి స్థలం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జేసీని కలిసినా వారిలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వీడియో జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు స్నేహల్, నాయకులు సాగర్, రఫీ, మధుసూదన్ రెడ్డి, మోహన్, సూర్య రవి, మధు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచిచేసే జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయండి

**ఎం.తాండ (మంత్రాలయం), మార్చి 4,ప్రభాతవార్త:** తనను నమ్ముకున్న రాష్ట్ర ప్రజలకు మంచిచేసే ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎం.తాండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికే కేంద్రం, హెల్త్ సెంటర్‌లను ప్రారంభించారు. ము ందుగా ఎంఎల్ఏకు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మూడు భవనాల శిలాఫలకాలను ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.40 లక్షలతో సచివాలయం రూ.17.8 లక్షలతో హెల్త్ సెంటర్, ఆర్‌బికే కేంద్రం 27.8 లక్షలతో మొత్తం రూ.80 లక్షలతో ఈ నూతన భవనాలను నిర్మించినట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను గ్రామీణ ప్రాంతాల్లో అందించడానికి ఈ ప్రభుత్వ భవనాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. రాబోయే సార్వ త్రిక ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కలిసి వచ్చినా భయపడేది లేదన్నారు. వైసిపి పార్టీమాత్రం సింగిల్‌గానే పోటీ చేస్తుందన్నారు. కాబట్టి ఎంఎల్ఏగా నాలుగవసారి నన్ను అనగా బాలనాగిరెడ్డిని ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించాలని కోరారు. ఎవరైనా నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అర్ధరాత్రి తనకు ఫోన్ చేయవచ్చన్నారు. తప్పకుండా మీ ఫోన్ రిసీవ్ చేసుకొని మీ సమస్యలు వింటానన్నారు.



మూడుసార్లు ఎంఎల్ఏగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానన్నారు. అనంతరం లబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచ్ లక్ష్మీభాయి నాయకులు నారాయణనాయక్ పిఆర్‌డిఈ అశ్వత్థామ, ఏఈ నరసింహులు, ఏడిఏ మహ్మద్‌ఖాద్రి, ఏఓ గణేష్, ఎంపిడిఓ మునెప్ప, ఏపిఓ తిమ్మారెడ్డి, ఎస్ఐ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..!

:- సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ



**ఆదోని రూరల్, మార్చి 4,ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ కింది స్థాయి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పందన అర్జీలను గడువులోగ నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ సమస్యలు నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ఆదోని డివిజన్‌లో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డిఎల్‌పిఓ శ్రీనివాస, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఆర్‌అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, ఆర్టీఓ నాగేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, ఉప తహశీల్దార్లు వినీత్, కౌసార్ భాను, వలిభాష తదితరులున్నారు.

# భూ కబ్జాలపై, అక్రమాలపై జాయింట్ కలెక్టరుకు రిప్రజేంటేషన్ ఇచ్చిన టిడిపి నాయకులు



**కర్నూలు న్యూసిటి, మార్చి 4, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అతని అనుచరులు భూ కబ్జాలపై అక్రమాలపై గౌరు చరితారెడ్డి ఆరోపణలు చేయడంతో రాంభూపాల్‌రెడ్డిపై మీ దగ్గర అధారాలుంటే నిరూపించండి ఏమైనా ఉంటే కలెక్టరుకు సమర్పించాలని ఇటీవల కోరడంతో సోమవారం స్పందన కార్యక్రమంలో కాటసాని చేసిన భూ కబ్జాలు అక్రమాలపై విచారణ చేసి, కమిటీ వేసి బాధితులకు న్యాయం చేయాలని రెప్రజేంటేషన్ పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ జేసికి అందజేశారు. కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, పాలకొలను సుధాకర్‌రెడ్డి, కల్లూరు మండల నాయకులు పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, మాదేష్, శేఖర్ చౌదరి, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే నాలక్ష్యం..!



**ఆలూరు/హోళగుంద, మార్చి 4,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తన ఏకైక లక్ష్యమని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలంలోని కోగిలతోట, మార్లమడికి, ముద్దటమాగి, వన్నూరు, నాగరకన్వి గ్రామాల్లో వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. ప్రతి గ్రామంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇంచార్జ్ విరుపాక్షికి అడుగడుగున పూలమాలతో స్వాగతం పలికి బ్రహ్మరథం పడుతున్నారు. ముందుగా కోగిలతోట గ్రామంలో శివస్వాముల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వివాహాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో ప్రతి వీధిలో సమస్యలు తెలుసుకుంటూ గ్రామం మొత్తం పర్యటించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ అభివృద్దే నా ధ్యేయం..మీరు 50రోజులు కష్టపడండి..నేను ఐదేళ్ల మీకు సేవ చేస్తా..ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానని..అసెంబ్లీలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ ప్రాంతం గురించి గళం విప్పుతానన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో స్వర్ణయుగంలా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గ్రామాల్లో మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అనంతరం కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ నివాసంలో విరుపాక్షి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోగిలతోట సర్పంచ్ తనయుడు నాగప్పనాయుడు, మండల కన్వీనర్ షఫీవుల్లా, జడ్‌పిటిసి బావ శేషప్ప, జెసిఎస్ మండల ఇంచార్జ్ ఇంగళదహాల్ మల్లికార్జున, చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, ఎంపిపి తనయుడు ఈసా, హోళగుంద మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగమ్మ తనయుడు పంపాపతి, నాయకులు భీమలింగప్ప, వైస్ ఎంపిపి భర్త హనుమప్ప, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, ఉప సర్పంచ్ భర్త దొడ్డబసప్ప, సీనియర్ నాయకులు రామకృష్ణ, హెబ్బటం నందీష్, పెద్దగోనెహాల్ సర్పంచ్ వెంకటరెడ్డి, వెంకటరామిరెడ్డి, లింగంపల్లి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, ఎల్లార్తి ఎస్‌కె గిరి, కోగిలతోట సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తాం



**కర్నూలు మున్సిపల్, మార్చి 4, ప్రభాతవార్త:** జగనన్నకు చెబుదాం స్పందనకు వచ్చిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని కర్నూలు నగర పాలక సంస్థ ఎస్ఈ వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు ముని ్సపల్ హాల్ నందు స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర ్భంగా ఆయన స్పందన ఆర్జీలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు ఎం రమేష్‌కుమార్, ఎస్ రాజన్న అను వారు ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ నుండి శ్రీరామనగర్ కలుపుతూ దారి ఏర్పాటు చేయాలని కోరారు. కుమ్మరి మద్దమ్మ భర్త నారాయణ అను వీరు 87వ రెవిన్యూ వార్డు నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. బి సావిత్రమ్మ అను వారు నగర పాలక సంస్థ ఇంటినం. 80-132-డికి సంబంధించిన ఇంటిపన్ను అసిస్‌మెంట్, కొళాయి పన్నుకు సంబంధిచి యజమాని పేరు మార్చమని కోరినారు. టి రాముడు అనే వారు 43వ వార్డు ఇందిరా గాంధీనగర్, ఇల్లూరు నగర్‌లలో బి క్యాంపు పంప్‌లైన్ కోసం తవ్విన రోడ్డు నిర్మాణాన్ని చెపట్టాలని, అలాగే ఇందిరాగాంధీనగర్‌లో తగ్గుగా ఉన్నరోడ్డు కాల్వలు వేయాలని కోరియున్నారు. టి వెంకటరమణమ్మ అనువారు వితంతు పెన్షన్ ఇప్పించాలని కోరారు. బి అయ్యన్న, ఇతరులు మామిదాల పాడు గ్రామ పంచాయితీ పరిధిలోని పంచముఖీనగర్‌లో ఇండ్లకు మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని కోరారు. కె రామకృష్ణ, కె రాజశేఖర్‌రెడ్డి అను వారు చంద్రశేఖర్ నగర్ నుంఇ జోహరాపురం వెళ్లు మెయిన్ రోడ్డుకు మొదటి వీధిలో 19వార్డులో పైపులైన్ కొరకు మురుగునీరు ఇండ్ల ముందు పోవుచున్నది కాల్వ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు. స్పందన కార్యక్రమంలో ఇంచార్జీ అసిస్టెంట్ సిటి ప్లానర్ శశిలత, సెక్రెటరీ బి నాగరాజు, ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పది సంవత్సరాలుగా అదే వాగు

## : సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదెల తులసిరెడ్డి



**మిడుతూరు, మార్చి 4, ప్రభాతవార్త :** ప్రతి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఎన్ఆర్ఈజిఎస్ కింద కోట్ల రూపాయల నిధులతో పనులు చేస్తున్నా, చేసిన పనులే చేస్తున్నారని, పది సంవత్సరాలుగా నాగలూటి గ్రామంలో అదే వాగులో ఉపాధి పనులు చేస్తున్నారని, ఇతర ప్రాంతాల్లో పనులు చేయరా అంటూ సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదెల నాగ తులసిరెడ్డి ప్రశ్నించారు. మండలాభివృద్ధి కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఓ జయంతి ఎన్ఆర్ఈజిఎస్ కింద జరిగిన పనుల వివరాలు తెలియజేస్తుండగా మధ్యలో సింగిల్‌విండో చైర్మన్ జోక్యం చేసుకుని నాగలూటి గ్రామంలో పది సంవత్సరాలుగా ఒకటే వాగులో పని చేస్తూ మట్టి తవ్వడం, బయటకు వేయడం, తిరిగి మట్టి లోపల వేయడం, ఇదే జరుగుతుందే గానీ కొత్త పనులు చేపట్టడం లేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు గ్రామ సర్పంచ్ తమ్మిదెల ఉషారాణి గ్రామ పరిధిలో కావలసిన పనుల వివరాలను తీర్మానం చేసి సంబంధిత అధికారులకు అందజేసినా, ఆ తీర్మాణాలు గుట్టలుగా టేబుళ్లపై ఇప్పటికీ అలాగే ఉన్నాయి కానీ, వాటిల్లో కదలిక లేదన్నారు. గ్రామానికి రైతులకు, రహదారులకు, పొలాలకు వెళ్లే రస్తాలకు ఎన్ఆర్ఈ జి ఎస్ కింద పనులు చేయండని తెలియజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్నా ఆశించినంత ఫలితం దక్కడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులు జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదేవిధంగా మండలంలో నీటి సమస్య పరిష్కారానికై ఏపి క్రీడా సాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి బోరు వేయడానికి వాహనాలను పంపుతున్నారన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు సహకరించి మండలంలో ఎక్కడా కూడా మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ తెలిపారు. భైరాపురం గ్రామ సర్పంచ్ ఫణిభూషన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఇళ్ల నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అర్హులైన వారికి ఇళ్లు మంజూరు కావడం లేదని, నిధులు కూడా మంజూరు కావడంలేదని, ఇలాగైతే ఎలా అంటూ హౌసింగ్ ఏఈపై విరుచుకుపడ్డారు. ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ గంగావతి, మండల ఉపాధ్యక్షుడు తుపాకుల నబీరసూల్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి04, పభాతవార్త :** శ్రీశైలమహాక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోహోత్సవాలను పురస్కరించుకోని నాల్గవ రోజు సోమవారంనాడు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను ఆ దేవస్థానముల కార్యనిర ్వహణాదికారి ఎ.వి.ధర్మరెడ్డి ఈ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. కాగా ఈ సమర ్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అదికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు సంప్రదాయాన్ని అనుసరించి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది. ఆ తరువాత పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా టిటిడి ఈఓ ధర్మరెడ్డి మాట్లడుతూ జ్యోతిర్లింగ స్వరూపుడైన మల్లికార్జునస్వామివారు, మహాశక్తిస్వరూపిణి అయిన భ్రమరాంబాదేవివారికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు అనవాయితీగా పట్టువస్త్రాలను సమరి ్పంచడం జరుగుతోందన్నారు. అదే విధంగా శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం తగిన సహాయ సహకారాలు అందిసు ్తందన్నారు. శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి మరియు ఈఓ డి.పెద్దిరాజు శ్రీశైలంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తరపును క్షేత్రంలో అతిథిగృహాన్ని(సత్రాన్ని) నిర్మించాలని కోరడం జరిగిందని ఈ ప్రతిపాదనను రాబోవు తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మకర్తల మండలి సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో వారికి వేదపండితులు వేధశీర్వచనం వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు. తదుపరి వారికి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థిగా డా.బైరెడ్డి శబరి పేరు ఖరారు?

- స్పష్టమైన సమాచారంతో అభిమానులు బాణసంచా కాల్చి సంభరాలు



**నందికొట్కూరు, మార్చి 4,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె డాక్టర్.బైరెడ్డి శబరి అభ్యర్థిత్వాన్ని టి.డి.పి.అధిష్టానం ఖరారు చేసినట్లు సమాచారం రావడంతో బైరెడ్డి అభిమానులు ఆనంధోస్తవాలలో మునిగిపోయారు. గత రెండు నెలలుగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి టిడిపిలో చేరికపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఎప్పటికప్పుడు ఈ అంశంపై స్పష్టత రాకపోవడంతో బైరెడ్డి అనుచరులు ఇంత కాలం నిరుత్సాహంగా కనిపించారు. అయితే సోమవారం నాడు నంద్యాల పార్లమెంట్ స్థానానికి సంభంధించి తెలుగుదేశం పార్టీ తరుపున డా.బైరెడ్డి శబరి పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసిందని బైరెడ్డి అనుచరగణానికి స్పష్టమైన సమాచారం అంధింది. దీంతో ఆయా ప్రాంతాలలోని ముఖ్యమైన కూడలీలలో బాణాసంచ కాల్చి సంభరాలు చేసుకోవాలని సూచనలు రావడంతో ఒక్కసారిగా బైరెడ్డి అభిమానులలో ఆనంధం వెల్లివిరిసింది. ఈ నేపథ్యంలో నందికొట్కూరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో బైరెడ్డి రాజశేఖరెడ్డి అనుచరగణం బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచి సంభరాలు చేసుకున్నారు. మరో రెండు మూడు రోజులలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో పాటు ఆయన కుమార్తె శ్రీమతి డా.బైరెడ్డి శబరి అధికారికంగా పార్టీలో చేరబోతున్నట్లుగా బైరెడ్డి అనుచరులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం డా.బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. అయితే గత కొద్ది రోజులుగా ఆమె పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుగా తెలిసింది. సోమవారం నాడు టిడిపి తరుపున ఆమె అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం నంద్యాల పార్లమెంట్ స్థానానికి ఖరారు చేసిందన్న ప్రచారంతో పాటు బైరెడ్డి అభిమానులు సంభరాలు చేసుకోవడంతో ఇక బైరెడ్డి శబరి బారతీయజనతా పార్టీకి గుడ్‌బై చెప్పినట్లే అని తెలుస్తుంది.

# బస్టాండ్‌లో భార్యపై కత్తితో నరికిన భర్త

-ఉలిక్కిపడ్డ అవుకు పట్టణం



**అవుకు, మార్చి 4, ప్రభాతవార్త:** అనుమానంతో భార్యపై కత్తితో దాడి చేసిన సంఘటన పట్టణంలోని బస్టాండ్‌లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఓబులాపురం రంగస్వామి, కుమారి పట్టణంలోని కోట వీధిలో నివసిస్తున్నారు. వీరిందరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. రంగస్వామి గత కొన్ని సంవత ్సరాల నుండి అవుకు పట్టణాన్ని విడిచి వెళ్లి 15 రోజుల క్రితం అవుకు వచ్చారు. ఈవిషయంపై భార్యభర్తలకు గొడవ ఏర్పడడంతో భార్య కుమారి ఊరికి వెళ్లడానికి బస్టాండ్‌కు రాగ ఆమెపై రంగస్వామి కత్తితో విక్షణారహితంగా దాడిచేశారు. అడ్డువచ్చిన కుమారి పిన్ని గంగమ్మను కూడ కత్తితో దాడిచేశాడు. ఇది చూసిన స్థానికులు బాధితురాలిద్దరిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక కుమారి (37) మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఇది చూసిన అవుకు పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ప్రజలందరు చుస్తుండగా ఆమెపై దాడిచేయడంతో అవుకు పట్టణం భయానికి గురైంది.